విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

జీజీహెచ్‌లో ఆయుధ పూజ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విజయ దశమి సందర్భంగా గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రిలోని వివిధ ఆపరేషన్ థియేటర్లలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ ఆయుధ పూజ చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. రోగులకు రెండు ఆపరేషన్ థియేటర్లలో శస్త్ర చికిత్సలను ప్రారంబిస్తున్నామన్నారు. ఎముకలు, కీళ్ళ విశాగం ఆపరేషన్ థియేటర్, సర్జరీ థియేటర్‌లలో కూడా సౌకర్యాలను ఆధునీకరించినట్లు తెలిపారు. బ్లడ్ బ్యాంక్‌ను కూడా ఆపరేషన్ థియేటర్‌లకు దగ్గరగా ఉండే విధంగా చర్యలు తీసుకున్నామని, రక్తం కొరత లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. దాతలు ఇచ్చిన సొమ్మును సద్వినియోగం జరిగే విధంగా చూడాలని ఆయన కోరారు. చెడుపై మంచిని సాధించిన విజయంగా విజయ దశమి పండుగను చేసుకుంటామన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ గోవిందా నాయక్, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని పాల్గొన్నారు.

ఘనంగా దేవీ శరన్నవరాత్రులు

విశాలాంధ్ర, తెనాలి : పట్టణ పరిసర ప్రాంతాల్లో మంగళవారం దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా జరిగాయి. తెనాలిలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారు, మారీసుపేట, చెంచుపేట, నాజరుపేట, చినరావూరు, పెదరావూరు, బుర్రిపాలెం, నందివెలుగు, కొలకలూరు తదితర గ్రామాల్లో విశేషంగా ఉత్సవాలు నిర్వహించుకున్నారు. భక్తులు విశేషంగా పూజాది కార్యక్రమాలు జరుపుకున్నారు. శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్, మున్సిపల్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని దేవాలయాల్లో పూజల అనంతరం తాళాల భజనలు, చెక్క భజన, కోలాటం, శాస్త్రీయ కూచిపూడి నృత్యాలు, భక్తి రంజని కచేరీలు, నిర్వహించుకున్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ వివిధ దేవాలయాలలో పూజలు చేశారు. అమ్మ వారి మండపాల వద్ద భక్తుల కోలాహలంతో సందడిగా దసరా మహోత్సవాలు జరిగాయి.

జగనాసుర పోస్టర్లు దహనం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విజయ దశమి పండగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు రాసిన లేఖను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆధ్వర్యంలో మీడియా సాక్షిగా విడుదల చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం దేశం చేస్తోంది రావణాసుర దహనం-మనం చేద్దాం జగనాసుర దహనం అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద జగణాసుర పోస్టర్లను కోవెలమూడి రవీంద్ర, టీడీపీ శ్రేణులు దహనం చేశారు. అరాచక, విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి పీడ పోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని కోటేశ్వరావు, ఈరంటి వర ప్రసాద్, ఉప్పుటూరి పేరయ్య, రాజీవ్ ఆనంద్, కనపర్తి శ్రీనివాసరావు, కొల్లి అనిల్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర, తెనాలి : నూకల రామకోటయ్య కళ్యాణమండపం వద్ద ఆధునీకరణ చేసిన ఐకానిక్ భవనంలో నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంను పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెనాలి అసెంబ్లీ, రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన జనసైనికులు, వీరనారీమణులు ఎంతో ఆర్భాటంగా పాల్గొని బాబుతో తమ అధినేత పవన్ కల్యాణ్ ములాఖత్ అయి ఉమ్మడి కార్యాచరణ రూపుదాల్చి రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా టిడిపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్న నూతన ఉత్తేజం వారం దరిలో కనిపించిందని, రోడ్డుపై పెద్దఎత్తున బాణాసంచా కల్చి సంబరాలు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని రాజకుమారి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బస్సును ఢీకొని వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఆదివారం రాత్రి ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో వాహనదారుడికి గాయాలయ్యాయి. ప్రథమ చికిత్స నిమిత్తం ద్విచక్ర వాహనదారుణ్ణి వైద్యశాలకు తరలించారు. ఇటీవల జీబీసీ రోడ్డు అభివృద్ధి విస్తరణలో భాగంగా సంబంధిత శాఖ రోడ్లు తవ్వి వదిలేశారు. గుంతలమయంగా మారిన రోడ్డుపై తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

అక్రమ మద్యం బాటిళ్లు పట్టివేత

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు : అక్రమంగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్న మహిళను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మండల పరిధిలోని అనంతవరప్పాడు గ్రామ ఎస్సీ కాలనీలో వాటర్ ట్యాంకు వద్ద అక్రమంగా మద్యం బాటిళ్లు నిల్వ చేసి అధిక ధరలకు మద్యం అమ్ముతున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించామని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ సీహెచ్ గీత తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్సీ కాలనీకి చెందిన మహిళ మద్యం అమ్ముతుండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. 1,820 రూపాయలు విలువ గల 14 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు ఆమె తెలిపారు.

అమరావతి సాధించే వరకూ పోరాటం

విశాలాంధ్ర-తుళ్లూరు: అమరావతి సాధించే వరకు పోరాటం ఆగదని అమరావతి మహిళలు, రైతులు స్పష్టం చేశారు. ఏకైక రాజధానిగా అమరావతి ఉండాలని రైతులు చేస్తున్న ఉద్యమం 1407వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మహిళలు, రైతులు మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా, అభివృద్ధి పథంలో నడిపిన వ్యక్తిని జైలు పాలు చేశారని మండిపడ్డారు. సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

కోడి పందేల స్థావరాలపై దాడులు

విశాలాంధ్ర-తాడేపల్లి: మహానాడులో కోడి పందేల స్తావరాలపై పోలీసుల మంగళవారం దాడులు నిర్వహించారు. కృష్ణానదీ తీర ప్రాంతంలో కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం మేరకు ఎస్సై గిరిబాబు ఆధ్వర్యంలో దాడులు పోలీసుల దాడులు చేశారు. 66,000 నగదు స్వాధీనం చేసుకుని, పోలీసులు 5 గురిని అదుపులో తీసుకున్నారు. గేమింగ్ యాక్ట్, జంతు హింస నిరోధక చట్టం కింద కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పేకాట, కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ శేషగిరిరావు హెచ్చరించారు.

పేదల ఆకలి తీరుస్తున్న 'అన్నా క్యాంటీన్'

విశాలాంధ్ర-మంగళగిరి : ఎంతో మంది అభాగ్యుల, పేదల ఆకలి తీరుస్తున్న మంగళగిరిలోని అన్నా క్యాంటీన్ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలోని ఎన్టీఆర్, ఎమ్మెస్సెస్ విగ్రహాల వద్ద నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ సోమవారం నాటికి 500 రోజు పూర్తి చేసుకోగా, తాడేపల్లిలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ 429 రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం టీడీపీ నాయకులు మంగళగిరిలో ఉన్న అన్నా క్యాంటీన్ ద్వారా 350 మందికి భోజనం అందించారు. చంద్రబాబు పాలనలో ఎన్టీఆర్ ఆశయంతో రాష్ట్రంలో అన్ని చోట్ల ప్రారంభమైన అన్నా క్యాంటీన్లను వైసీపీ అధికారంలోకి వచ్చాక వాటిని ఆపేసింది. అలా ఆగిపోయిన అన్నా క్యాంటీన్ నేడు మంగళగిరిలో నిర్విఘ్నంగా నడుస్తోంది. ప్రతి రోజు 300 మందికి తక్కువ కాకుండా పేదలకు రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందిస్తున్నారు. 500 రోజుల క్రితం పేదలకు భోజనం పెట్టాలన్న నారా లోకేష్ సంకల్పంతో నెలకొల్పిన అన్నా క్యాంటీన్‌ను ఎమ్మెల్యే ఆర్కే ప్రొద్భులంతో పోలీసులు, మున్సిపల్ సిబ్బంది, వైసీపీ నాయకులు రాత్రికి రాత్రే జేసీబీతో తొలగించి దుర్మార్గంగా వ్యవహరించారు. క్యాంటీన్ కోసం ఆనాడు నిరసన చేపట్టిన 64 మంది టీడీపీ నాయకులను అరెస్టు చేసి పెదకాకాని, తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లకు తరలించడంతో పాటు వారిపై కేసులు నమోదు చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మంగళగిరి పట్టణ పాత బస్టాండ్ సెంటర్లో, తాడేపల్లి నులకపేట వద్ద, ఉండవల్లి ప్రజా వేదిక వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ల ద్వారా ప్రతిరోజు భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, గ్రామాల నుండి పట్టణానికి వచ్చిన వారు, చేతివృత్తుల వారి ఆకలి తీర్చిన అన్నా క్యాంటీన్‌లను వైసీపీ అధికారంలోకి వచ్చాక వాటిని ఆపేసి పేదల పొట్టకొట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకిదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ మండల అధ్యక్షులు తోట పార్థసారథి, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత, టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార సమితి సభ్యులు మున్నంగి శివశేషగిరిరావు, మంగళగిరి పట్టణ టీడీపీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా సాగిన పౌరాణిక ఏకపాత్ర పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతీ సాంస్కృతిక సంగీత కళావేదిక గుంటూరు వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల ప్రసాద రావు ఆధ్వర్యంలో స్థానిక అమరావతి రోడ్డులోని గుంటూరు అన్నదాన సమాజం ఆడిటోరియంలో రెండు తెలుగు రాష్ట్రాల పౌరాణిక రంగస్థల ఏకపాత్ర పోటీలు పోటాపోటీగా జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి 55మంది పౌరాణిక రంగస్థల మార్తాండులు పోటీలో పాల్గొని తమ నటనతో..వాక్ చాతుర్యంతో..గానమాధుర్యంతో ప్రేక్షకులను రంజింపచేశారు. న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ రంగస్థల నటుడు సింగర కొండయ్య చౌదరి, ప్రముఖ కవయిత్రి, రచయిత్రి తుమ్మల స్నిగ్ధ మాధవి, జి.గంగాధరరావులు వ్యవహరించారు. వ్యాఖ్యాతగా పి.కృష్ణారావు వ్యవహరించారు. ప్రముఖ హార్మోనిస్ట్ శిరిగిరి సాంబశివరావు, వెంకటేశ్వరరావులు వాయిద్య సహకారమదించారు. పోటీలను టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, మిరియాల గోపీ కుమార్‌లు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంబించారు. రావణ బ్రహ్మ పాత్రలో మెప్పించిన బాపనపల్లి వెంకటస్వామి ప్రథమ బహుమతి(రూ. 6వేలు), అర్జునుడు పాత్రలో మైమరిపించిన కేశన నాగేశ్వరరావు ద్వితీయ బహుమతి(రూ. 5వేలు), వడ్రాణం రాము, బలిజేపల్లి అంజిరెడ్డిలు చెరో రూ. 2వేలు చొప్పున తృతీయ బహుమతులు అందుకున్నారు. అర్జునరావు, ఎన్.తారక రామారావు, కొమ్మూరి సాంబశివరావు, గట్టుపల్లి సుబ్బారావు, చలువాది ప్రసాద్, కె.సుగుణ, మాదాసు మరియదాసు, కె.ఇశ్రాయేల్, కిలారి శ్రీనివాస్, కె.శివకుమార్‌లు ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. విజేతలకు డేగల ప్రభాకర్, గోపికుమార్ రామ్ ప్రభులు అందజేశారు.

అభిమానుల్లో రాజకీయ చైతన్యం పెరగాలి

విశాలాంధ్ర-గుంటూరు: సినీ నటుల అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించటంతో పాటు రాజకీయంగా కూడా చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజును పురస్కరించుకుని ప్రభాస్ యూత్ అధ్యక్షుడు మహమూద్ రఫీ ఆధ్వర్యంలో శ్రీనివాసరావుతోటలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిని, ప్రజల జీవితాలను ప్రభావితం చేసే రాజకీయాల్లో సైతం అభిమానులు చురుకైన పాత్ర పోషించాలని అభిలాషించారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా యువత రాజకీయాల్లోకి రావాలని కోరారు. పెదనాన్న కృష్ణంరాజు వారసత్వాన్ని కొనసాగిస్తూ సినీ జగత్తులో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రభాస్ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో దీపక్, హమీద్, నాగూర్ మీరా, సతీష్ కుమార్, సుదేష్, రాజశేఖర్ , కుమార్, రఘు, సాయి తదితరులు పాల్గొన్నారు.

సైకో పోవాలి కరపత్రాలు దహనం

విశాలాంధ్ర-గుంటూరు: వైసిపి ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో స్థానిక నాజ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో సైకో జగన్ పోవాలి కరపత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంలో ప్రభాకర్‌కు పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ప్రభాకర్ మాట్లాడుతూ జగన్ అనే చెడుపై చంద్రబాబు అనే మంచి సాధించబోయే విధంగా ఈ దసరా పండుగను చేసుకోవాలని కోరారు. జగన్ రెడ్డికి వత్తాసు పలుకుతున్న పోలీసులు తీరుపట్ల ప్రభాకర్ మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రానున్నది తెలుగుదేశం, జనసేన ప్రభుత్వమని పేర్కొన్నారు. న్యాయానికి అండగా ఉండవలసిన పోలీసులు ఇలాంటి అవినీతిపరుడైన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కొమ్ము కాయటం మంచి పద్ధతి కాదన్నారు.

ఉత్సాహంగా పోటీలు

విశాలాంధ్ర, తెనాలి : కళలకాణాచి- తెనాలి, వేదగంగోత్రి ఫౌండేషన్ విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో తెనాలి, కొత్తపేట రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఆదివారం ఉత్సాహపూరితంగా పోటీలు కొనసాగాయి. కళల కాణాచి సంస్థ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు అధ్యక్షత వహించారు. జయ కళానికేతన్ విశాఖపట్నం వారి "శ్రీకాంత కృష్ణమాచార్య" పద్యనాటకం ప్రదర్శించారు. విరియాల లక్ష్మీపతి రచన చేయగా కె.వెంకటేశ్వరరావు దర్శకత్వం వహించారు. కళాంజలి హైదరాబాద్ వారి "జారుడుమెట్టు" కంచర్ల సూర్యప్రకాశరావు రచన, కొల్లా రాధాకృష్ణ దర్శత్వం వహించారు. వి.టి.పి.ఎస్. కల్చరల్ అసోసియేషన్ విజయవాడ వారి సాంఘిక నాటకం "ఎనిమీ" ప్రదర్శించారు. శ్రీ కవి పి.ఎస్.యం. రచన, దర్శకత్వం వహించారు. తదనంతరం గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్ వారిచే "మూల్యం" సిహెచ్. సింహప్రసాద్ రచన, డా.వెంకట్ గోవాడ దర్శకత్వం వహించారు. మంగళవారం చైతన్య కళాస్రవంతి ఉక్కు నగరం-విశాఖ వారి "దిగిల్ట్" నాటకానికి పిన్నమనేని మృత్యుంజయరావు రచన, పి.బాలాజీ నాయక్ దర్శకత్వం వహించారు. కాపూరి సత్యనారాయణ రచన, ఏపూడి హరిబాబు దర్శకత్వంలో "అమృత హస్తం" ప్రదర్శించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, సినీరచయిత డా.బుజ్జా సాయిమాధవ్, ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు కార్యక్రమాలను నిర్వహించారు.

నేటి నుంచి పాఠశాలు ప్రారంభం

విశాలాంధ్ర-పొన్నూరు : దసరా సెలవులు మంగళవారంతో ముగియటంతో తిరిగి బుధవారం నుంచి పొన్నూరు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పని చేయునని పొన్నూరు మండలం ఎంఈఓ-2 శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 14 నుంచి 24వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో బుధవారం నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయని ఎంఈఓ తెలిపారు.

నిరుపేదల గుండె చప్పుడే ఎస్ఆర్ శంకరన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జీవితమంతా పీడిత ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన ఐఏఎస్ అధికారి ఎస్.ఆర్ శంకరన్ నిరుపేదల గుండె చప్పుడుగా పేరొందారని సీనియర్ ఇంజనీర్ ఎస్.సదాశివం కొనియాడారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో శంకరన్ జయంతి కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సదాశివం మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి కృషి చేసిన శంకరన్ జీవితం ఆ పేదవర్గాలకే అంకితం చేశారని అన్నారు. అలాంటి ఆదర్శనీయులైన శంకరన్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం ప్రభుత్వమే నిర్వహిస్తే ముందు తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. విద్యావేత్త ఆర్.వి సింగరయ్య మాట్లాడుతూ సంక్షేమం అనే పదానికి నిర్వచనం ఇచ్చి చట్ట పరిధిలో అమలు చేసిన ఆ మహనీయుడ్ని నేటి తరం అధికారులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ శంకరన్ అధికారిగా దేశానికి అందించిన సేవలు, ఆయన నిజాయితీని భావి తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రవిబాబు, అవధానుల హరి, మూర్తి తదితరులు ఉన్నారు.

జనసేన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని చిర్రావూరిలో నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాలయాన్ని సోమవారం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, చిర్రావూరు గ్రామ అధ్యక్షులు అంకం కాళీ కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, ఎంటీఎంసీ మైనార్టీ సెల్ కో-ఆర్డినేటర్ షేక్ సుభాని, మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు దాసరి శివ నాగేంద్రం, కాపు సంక్షేమ సేన మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు, మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తిరుమలశెట్టి కొండలరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, ఎంటీఎంసీ ప్రధాన కార్యదర్శి బాణాల నాగేశ్వరావు, ఎంటీఎంసీ కార్యదర్శులు దాసరి వెంకటేశ్వరరావు, బళ్ళ ఉమామహేశ్వరావు, తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి లాల్ చంద్, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'సైకో పోవాలి' కరపత్రాలు దగ్ధం

విశాలాంధ్ర-తాడేపల్లి : అరాచక, విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి పీడ పోవాలని నినదిద్దాం అనే కార్యక్రమం తాడేపల్లి టీడీపీ పట్టణ కార్యాలయం ఎదుట నిర్వహించారు. సైకో పోవాలి అని రాసి ఉన్న పత్రాలను దహనం చేశారు. తెలుగు యువత తాడేపల్లి పట్టణ అధ్యక్షులు జి.నాగేశ్వరరావు, మంగళగిరి నియోజకవర్గ ఐటీడీపీ కార్యదర్శి షేక్ అమీర్, టీఎన్టీయూసీ నియోజకవర్గ కార్యదర్శి పూడి రమణ, పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి దర్శి హరికృష్ణ, 18వ వార్డు కార్యదర్శి కాకర్ల సాంబశివరావు, ఆఫీస్ కార్యదర్శి సూరగాని కిరణ్, షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విజయ దశమి

విశాలాంధ్ర-తాడేపల్లి : త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళా శాసనములతో త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో మంగళవారం సీతానగరండ విజయ కీలాద్రి దివ్యక్షేత్రంలో విజయ దశమి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం విజయాద్రి వెంకటేశ్వర స్వామికి అభిషేకం(తిరుమంజనం) శ్రీ భూసమేత శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, మంగళా శాసనము, తీర్థ ప్రసాద గోష్ఠి జరిగింది. విజయదశమి ఉత్సవం ఎంతో వైభవంగ జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజారోగ్య భద్రతకు ఆరోగ్యశ్రీ సేవలు విస్తృతం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కల్పిస్తున్న ఆరోగ్యశ్రీ సేవలను విస్తృతపరచాలని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. జనరల్ అండ్ అడ్వాన్స్‌డ్ ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ప్రసన్న కుమార్ పోలింకి ఆధ్వర్యంలో అత్యున్నత ప్రమాణాలతో నిర్మించిన 'విజయశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్'ను మాజీ హోంమంత్రి మేకతోటి సుచరితతో కలిసి మంత్రి అంబటి ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో ఆధునిక ప్రమాణాలతో నిర్మించిన వివిధ విభాగాల బ్లాక్‌లను ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ గుంటూరు, అమరావతి పరిసర ప్రాంత ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచి నైపుణ్యత గల వైద్యులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం నెలకొల్పే హాస్పిటల్స్‌తో పాటు ప్రైవేట్ హాస్పిటల్స్ కూడా ఎక్కువ సంఖ్యలో పెరగాలని, ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం కల్పిస్తున్న ఆరోగ్య భరోసాతో పాటు ప్రైవేట్ వైద్యుల సేవలు కూడా అమూల్యమని అన్నారు. మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత మాట్లాడుతూ నేడు నెలకొన్న పరిస్థితుల మేరకు ప్రతి వెయ్యి మందికి ఒక హాస్పిటల్ రావాల్సిన అవసరం ఉందన్నారు. మంచి పేరు తెచ్చుకునే వైద్యులుగా డాక్టర్ ప్రసన్న కుమార్ ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు, ఎమ్మెల్యే మద్దాళి గిరిధరరావు, జనరల్ మెడిసిన్ అండ్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ ఎం.రాజ్యలక్ష్మి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ గార్లపాటి శివ శ్రీకర్, గైనకాలజిస్ట్ అండ్ ఆబ్‌స్ట్రెట్రిక్స్ డాక్టర్ పూర్ణిమ, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.పృథ్వీ కృష్ణ, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ గోపి కృష్ణ, డాక్టర్ విశ్వజ్యోతి, డాక్టర్ ఉదయ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి నగర్‌కు ఇంటి పన్నులు విధించాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు: గత 15యేళ్లుగా ప్రగతినగర్‌లో (పాత గుంటూరు శివారు ప్రాంతం) నివాసం ఉంటున్న కాలనీ ఇళ్లకు పూర్తి స్థాయిలో ఇంటి పన్ను విధించాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. నాలుగో బ్లాకు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నుతో పాటు సైడ్ కాలవలు, రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఇప్పటికైనా నగర పాలక సంస్థ పాలకవర్గం వచ్చిన సందర్భంగా ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో ఆందోళన చేపడ్తామని హెచ్చరించారు. గతంలో సీపీఐ పోరాట ఫలితంగా కొన్ని ఇళ్లకు ఇంటి పన్ను వేశారని, రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేశారని, స్వచ్ఛ భారత్ మరుగుదొడ్లు నిర్మించారని కానీ మెయిన్ రోడ్డు అందని ద్రాక్షగా మిగిలిపోయిందని, అధికారులు శ్రద్ధచూపి శుద్ధపల్లి డొంక మెయిన్ రోడ్డును త్వరితగతిన ఏర్పాటు చేయాలని అలాగే పైప్ లైన్ పనులు మధ్యలో ఆగిపోయాయని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నూతలపాటి వెంకటేశ్వరరావు, మహిళా సమాఖ్య నగర అధ్యక్షులు అప్పమ్మ ఏసు దుర్గ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

వైభవంగా అమ్మవారి గ్రామోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ఆర్.అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో 102వ దసరా నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా సోమవారం ఘనంగా ముగిశాయి. 9 రోజులు పాటు వివిధ అవతారాలతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. విజయ దశమిన అమ్మవారు శ్రీ స్వర్ణకవశాలమకృత విశ్వరూప దర్శనం ఇచ్చారు. అత్యంత వైభవంగా అమ్మవారి గ్రామోత్సవం వినూత్న రీతిలో జరిగిందని, అమ్మవారు ప్రత్యేకంగా అలంకరించిన గజరాజు పుష్ప వాహనంపై గుంటూరు పురవీధుల్లో ఊరేగింపు జరిగిందని కమిటీ సభ్యులు టీఎల్వీ వీరాంజనేయులు, నేరెళ్ల వెంకట హరి ప్రసాదరావు తెలిపారు. ఈ అమ్మవారి రథోత్సవాన్ని క్రేన్ సంస్థల చైర్మన్ గ్రంధి కాంతారావు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధరరావు, కమిటీ సభ్యులు నేరెళ్ల వెంకట హరిప్రసాదరావు, టీఎల్వీ వీరాంజనేయులు కలిసి ప్రారంభించారు. కావడీ డాన్స్, దీపం డాన్స్, లేడీస్ తాళం ఇంకా మరెన్నో రకరకాల వైవిధ్య భరితమైన వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులతో డప్పు వాయిద్యాలు..ప్రత్యేక వేషధారణలు..లేజర్ లైటింగ్‌లతో అమ్మవారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ గ్రామోత్సవంలో గుంటూరు నగర ప్రజలు భారీగా పాల్గొన్నారు.

వైసీపీ పాలకుల భస్మం ఖాయం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆంధ్రరాష్ట్ర ప్రజాగ్రహజ్వాలలో తప్పు చేయని టీడీపీ అధినేత చంద్రబాబుని జైలుపాలు చేసిన వైసీపీ సైకో పాలకులు భస్మం అయిపోవటం ఖాయమని జిల్లా టీడీపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు పైన అక్రమ కేసులను ఖండిస్తూ జరిగిన అన్యాయానికి నిరసనగా జిల్లా టీడీపీ కార్యాలయంలో సాయి కృష్ణ ఆధ్వర్యంలో 'దేశం చేస్తుంది రావణ దహనం-మనం చేద్దాం జగనసుర దహనం' పేరుతో భారీ రావణ జగనాసుర కటౌట్ దహనం, జగనసుర బొమ్మ ఉన్న సైకో పోవాలి ప్లకార్డుల దహనం కార్యక్రమం నిర్వహించారు. కాగడాలతో జగనసుర కటౌట్ దహనం చేస్తుండగా పోలుసులు హుటాహుటిన చేరుకొని బొమ్మను లాక్కునే ప్రయత్నం చేస్తుండగా సాయి కృష్ణకు, పోలీసులకు పెనుగులాట జరిగింది. ఇంతలో అరండల్ పేట ఎస్సైతో కూడిన బృందం సగం కాలిన కటౌట్‌ను లాక్కుని ఠాణాకు తరలిస్తుండగా తెలుగుయువత నేతలు కాగడాలతో విధి చివర వరకు వెంబడించగా కాసేపు ఆ ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసులు ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తున్నారని ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపి కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజా మాస్టర్, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కంచేటి శివరామయ్య, షేక్ ఫిరోజ్, షేక్ నాగుల్ మీరా బాబు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India
కొత్తపేట బ్రాంచి-64080, ఇంటి నెం.12-12-83, ఓల్డ్‌క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు. ఫోన్: 0863-2263445.

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 54/ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు

అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి-64080, గుంటూరు-522001 వారి నుండి యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద

ఋణగ్రహీత(లు) : 1) శ్రీ మేడం కోటేశ్వరరావు, తండ్రి : పెద వెంకటేశ్వర్లు, మాజేటి హోమ్స్, ఫ్లాట్ నెం.202, బుచ్చయ్యతోట, 1వ లైను, గుంటూరు-522001, 2) శ్రీమతి మేడం రజని, భర్త : కోటేశ్వరరావు, మాజేటి హోమ్స్, ఫ్లాట్ నెం.202, బుచ్చయ్యతోట, 1వ లైను, గుంటూరు-522001.

అయ్యా / అమ్మా,

ఈ నోటీసులో ఉదహరించిన వ్యక్తుల హామీతో ఈ క్రింద ఉదహరించిన ఋణసౌకర్యములు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి(64080), గుంటూరు నుండి పొందియున్నారు.

వ.సం.	సదుపాయము/ లోను	పరిమితి (లక్షల రూ.లో)	అమలు లో ఉండగా	ది.09-10-2023 నాటికి బకాయిసొమ్ము
1)	హౌసింగ్ లోన్	23.00	05-01-2019	రూ.20,56,313.00
2)	యూనియన్ ఆసియాన పర్సనల్ లోన్	5.00	11-02-2022	రూ.4,54,527.33
		మొత్తం		రూ.25,10,840.33

తనఖావుంచబడిన ఈ క్రింది స్థిరాస్తి వివరములు : గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుచ్చయ్యతోట, 1వ లైను, టి.యస్. నెం.2, బ్లాక్ నెం.1, పాత వార్డు నెం.5, కొత్త వార్డు నెం.16 లో మాజేటి హోమ్స్ నందు 1వ అంతస్తు, డోరు నెం.8-1-116 లోని ఫ్లాట్ నెం.202కు చెందిన 1210 చ॥అ॥ల విస్తీర్ణము, అవిభాజ్యపు భాగమైన 49 చ॥గ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** సంక్రాంతి నాగేశ్వరరావు యొక్క ఆస్తి, **దక్షిణం:** 30 అ॥ల వెడల్పుగల మునిసిపల్ రోడ్, **పడమర:** పనిక అభయానంద్ యొక్క ఆస్తి, **ఉత్తరం:** రామాన్‌శ్రీ మరియు ఇతరుల యొక్క ఆస్తి.

మీరు ఋణమును/ సౌకర్యమును మరియు/ లేదా వాయిదాలలో/ వడ్డీని/ఇంతింటిని చెల్లించుటలో విఫలమైనందున ది.09-10-2023 న మీ ఖాతాను ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం యన్‌పిఏగా వర్గీకరించబడినది మరియు మీరందరూ ఉమ్మడిగా మరియు విడివిడిగా ది.09-10-2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.25,10,840.33 పై॥ (అక్షరాల ఇరవై ఐదు లక్షల పది వేల ఎనిమిది వందల నలభై రూపాయలు మరియు పైసలు ముప్పైమూడు మాత్రము) మరియు తరువరి వడ్డీ చెల్లించవలసియున్నది. పైన ఉదహరించిన చట్టమునందలి సెక్షన్ 13(2) ప్రకారము దిగువ సంతకందారు ది.10-10-2023 న డిమాండ్ నోటీసు జారీచేసినారు. కాని అది తిరిగివచ్చినది / ముట్టనందున ఈ పత్రికా ప్రకటన జారీచేయడమైనది. కావున మీ యావన్మందిని ఈ నోటీసు తేదీ నుండి 60 దినముల లోపల పైన నుదహరించిన మొత్తము మరియు వడ్డీ కలిపి చెల్లించవలసినదిగా కోరడమైనది. లేనియెడల బ్యాంకువారు బకాయి రాబట్టుకొను నిమిత్తము కోర్టువారి ప్రమేయములేకుండా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002 నందు ఈ క్రింద పేర్కొనబడిన వాటిలో ఒకదిగాని లేదా అంతకుమించిగాని చర్యలను తమ బ్యాంకుకు తనఖావుంచిన ఆస్తులపై తీసుకొనుట అనివార్యమౌతుంది.(1) ఋణగ్రహీత తనఖావుంచిన ఆస్తులను లీజుద్వారా గాని అద్దెకుఇచ్చుట ద్వారా గాని విక్రయించుట ద్వారా గాని బకాయి రాబట్టుకొనుటకు హక్కుభుక్తములతో స్వాధీనపరచుకొనుట. (2) ఋణగ్రహీత తనఖావుంచిన ఆస్తులను లీజుద్వారా గాని అద్దెకుఇచ్చుట ద్వారా గాని విక్రయించుట ద్వారా గాని బకాయి రాబట్టుకొనుటకు మేనేజిమెంట్‌ను స్వాధీనపరచుకొనుట. 3) ఈ ఆస్తుల అధికారమును స్వాధీనపరచుకొన్న పిమ్మట వ్యవహారము చూచుటకు వ్యాపార లావాదేవీలు నడుపుటకు ఎవరినో ఒకరిని నియమించుటము 4) అంతేకాకుండా ఈ ఆస్తులపై ఆసక్తిగల వ్యక్తులను, మీకు ఋణపడిఉన్నవారిని లేదా ఋణపడి ఉండబోవు వారిని ఆ మొత్తములను బ్యాంకుకు చెల్లించవలసినదిగా కోరవచ్చును. ఈ నోటీసు దరిమిలాతనఖావుంచిన పైనుదహరించిన ఆస్తులను బ్యాంకు వారి ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా విక్రయముద్వారా గాని లీజుకిచ్చుట లేదా ఇతరవిధములుగా గాని ఇతరులకు మీరు బదిలీచేయరాదు.ఈ ప్రక్రియలో అన్నివిధములైన ఖర్చులు మరియు అనుకోకుండా సంభవించు ఖర్చులు విక్రయార్జితములో నుండి సర్దుబాటుచేయబడును. ఒకవేళ విక్రయార్జితములు బ్యాంకువారి మొత్తము బకాయికి సరిపోనిచో 2002 సంవత్సరపు SARFAESI చట్టము 54 నందు ఉదహరించబడిన ప్రకారము నిల్వబాకీ వసూలు చేసుకొనుటకు తగిన చట్టబద్ధమైన చర్య తమ అందరిపై ఉమ్మడిగా మరియు విడివిడిగా తీసుకొనబడును. చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనల ప్రకారం తనఖావుంచబడిన ఆస్తుల యొక్క బహిరంగ వేలము నోటీసు ప్రచురణకు ముందుగా గాని లేదా కొటేషన్లు ఆహ్వానించుటకు ముందుగా గాని లేదా టెండర్లను ప్రజల నుండి లేదా ప్రైవేట్ వ్యక్తుల నుండి ఒప్పందాల మేరకు స్వీకరించుటకు ముందుగా గాని ఆస్తులను బదిలీ చేయుటకు ముందుగా గాని, లీజుకు ముందుగా గాని, కేటాయించుటకు ముందుగా గాని, అమ్మకమునకు ముందుగా గాని బ్యాంకు వారికి మీరు చెల్లించవలసిన బకాయిలు మరియు బ్యాంకు వారిచే చెల్లించబడిన అన్ని కాస్ట్‌లు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు కలు పుకొని చెల్లించినట్లయితే మీ ఆస్తులను విడిపించుకొను హక్కు కలదు. ఈ నోటీసు బ్యాంకువారికి ప్రస్తుతము అమలు లోనున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగమువాటిల్లకుండా జారీచేయబడినది.

స్థలం : గుంటూరు
తేది : 24-10-2023
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి, గుంటూరు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్‌లో సోమవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారిని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముందుగా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారు మీ జీవితాల్లో అన్ని విజయాలను చేకూర్చాలని, పాడి,పంటలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ తల్లిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని తెలిపారు.

నూర్‌బాషా సింహ గర్జన జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కారంపూడి: ఈనెల 29న గుంటూరు ముస్లిం కళాశాలలో జరిగే నూర్ భాషా(దూదేకుల) గర్జన జయప్రదం చేయాలని నూర్ బాషా సంఘ నాయకుడు షేక్ సైదా కోరారు. మంగళవారం వేపకంపల్లి గ్రామంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ సంఘం పిలుపు మేరకు అన్ని గ్రామాల నూర్‌బాషా సోదర, సోదరీమణులు నూర్‌బాషా గర్జన మహాసభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో నూర్ భాషా సోదరులకు దామాషా ప్రకారం రాజకీయాల్లో, విద్యలో ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వటం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ షేక్ ఖాసిం సైదా, సెక్రటరీ షేక్ నజీర్, బ్రహ్మయ్య, సైదా, సైజ్ జాను, పేర్స కాశం, పేరా సాహితి హుస్సేన్, ఖాజావలి, చాంద్ బాషా, సైదులు, షేక్ వలి, షేక్ వలి సాహెబ్, మౌలాలి పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ

విశాలాంధ్ర-శావల్యాపురం: దసరా పండుగ సందర్భంగా శావల్యాపురం పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆయుధ పూజ నిర్వహించారు. పూజారులు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్లోని ఆయుధాలు, వాహనాలు, తదితర పరికరాలన్నింటికి పూజ చేశారు.ఎస్సై తుళ్ళూరి తిరుపతిరావు, రైటర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి ఆదయ్య కృషి

విశాలాంధ్ర-వినుకొండ: మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపిన వ్యక్తి కీర్తిశేషులు వినుకొండ మాజీ ఎంపీపీ సోమేపల్లి ఆదయ్య అని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అన్నారు. ఆయన మూడవ వర్ధంతి సందర్భంగా మంగళవారం పెదకంచెర్ల గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదయ్య ప్రజాప్రతినిధిగా ఉన్నప్పుడు వినుకొండ మండలంలోని పలు గ్రామాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, వైసిపి నేతలు దండు చెన్నయ్య, ఎం.రామ తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-విజయపురిసౌత్: స్థానిక కనకదుర్గా వెంకటేశ్వర ఆలయంలో అమ్మవారు శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారంలో మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు నర్సింహమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మెయిన్ బజార్‌లోని అమ్మ వారు శ్రీ రాజ రాజేశ్వరి దేవి అలంకారంలో దర్శనం ఇచ్చారు. అర్చకులు గుడిపూడి బ్రహ్మాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులచే అమ్మవారికి కుంకుమ పూజలు, అభిషేకం, సహస్రనామ పూజలు జరిపారు. దసరా సందర్భంగా అమ్మవారి ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు సిహెచ్ చెన్నకేశవరావు, గొంతిన రమేష్ ఊరే మధు, సిహెచ్ చరణ్, మహేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడి దంపతులకు అభినందన

విశాలాంధ్ర-వినుకొండ: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమంలో "మానవత్వం పరిమళించే మంచి మనుషులు" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ కవి కరిముల్లా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ బొల్లా వెంకట కోటయ్య దంపతులు, కాంట్రాక్టర్ అల్లా బక్షు దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట కోటయ్య మాట్లాడుతూ అనాథలను తమ తల్లిదండ్రులుగా భావించి సేవలను అందిస్తున్న గుమ్మడి దంపతులను అభినందించారు. మానవత్వం నశిస్తున్న నేటి రోజుల్లో విలువలను కాపాడుతూ భవిష్యత్తు తరాలకు మార్గ నిర్దేశం గుమ్మడి వృద్ధాశ్రమం ద్వారా తెలియపరుస్తున్నారని అన్నారు. అల్లాబక్షు మాట్లాడుతూ సేవ చేయడం గొప్ప అదృష్టం అని ఆ భాగ్యం గుమ్మడి దంపతులకు దక్కిందని అన్నారు. అనంతరం బొల్లా వెంకట కోటయ్య సత్యవతమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు కీర్తి పార్టీ వెంకటేశ్వర్లు, బొల్లా రమేష్ బాబు, కిషోర్ బాబు, హర్షిత రామ్, మహమ్మద్ యాఖుబ్, సద్దాం, అంజి, సూరిబాబు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

వజ్రగిరి జెస్టిస్‌కు అవార్డు

విశాలాంధ్ర-వినుకొండ: ప్రముఖ చిత్రకారుడు వజ్రగిరి జెస్టిస్‌కు 'యూనివర్సల్ మెగా అవార్డు' లభించింది. 2023 అక్టోబర్ నెలలో చోడవరం చిత్రకళా పరిషత్ విశాఖపట్నం జిల్లా వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రకళా పోటీలలో వినుకొండకు చెందిన జెస్టిస్ వజ్రగిరి గీసిన "ది సెన్సర్" చిత్రానికి ఈ అవార్డు లభించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నలభై కి పైగా అవార్డులు పొందిన జెస్టిస్‌కు ముచ్చటగా ఇది మూడవ ప్రథమ బహుమతి. వచ్చే నెల మొదటి వారంలో చోడవరంలో ఈ అవార్డును అందిస్తామని పరిషత్ నిర్వాహకులు బి.సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రముఖ రాజకీయ నాయకులు, కవులు, కళాకారులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, పాస్టర్లు, వివిధ కళా సంస్థల నిర్వాహకులు జెస్టిస్‌ను అభినందించారు. మరెన్నో అవార్డులు సాధించాలని అభిలషించారు.

రానున్న ఎన్నికల్లో మట్టి కరిపిస్తాం: అంబటి

విశాలాంధ్ర-రాజుపాలెం: పెళ్లిళ్ల సైకో పవన్ కళ్యాణ్ అని, పదవుల కోసం పార్టీలు మార్చే సైకో కన్నా లక్ష్మీనారాయణని, బాబుతో కలిసి ఈ సైకోబ్యాచ్ ఎంతమంది వచ్చినా రానున్న ఎన్నికల్లో మట్టి కనిపిస్తామని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం నవంబర్ 1 నుండి ప్రారంభం కానున్న వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమ సన్నాహక సమావేశం సత్తెనపల్లి వైయస్సార్సీపీ నియోజకవర్గ కార్యాలయంలోనూ, అనంతరం రాజుపాలెం మండలం కేంద్రంలో జరిగింది. వేరువేరు సమయాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయా కార్యక్రమాలకు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, రాజుపాలెం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వేపూరి శ్రీనివాస్ రావులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన ప్రారంభం కానున్న సామాజిక న్యాయ బస్సు యాత్ర, నవంబర్ ఒకటో తేదీ నుంచి నియోజకవర్గంలో ప్రారంభమయ్యే "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమాల నిర్వహణపై ఆయన విధి విధానాలను వివరించారు. క్షేత్రస్థాయి నుండి నియోజవర్గ స్థాయి నాయకుల వరకు అందరూ సంసిద్ధంగా ఉండాలని కోరారు. పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబులు తదితరులు గత నాలుగేళ్లుగా ఈ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని గురించి వివరించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, బాసు లింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, జెసిఎస్ మండల ఇన్చార్జిలు బొంతు వెంకటరెడ్డి, పులిబండ్ల అశోక్ ,మక్కెన అచ్చయ్య, దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి సంకటి శ్యాంసన్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, షేక్ ఈసా, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలక జైపాల్,వేల్పుల వెంకటేశ్వర్లు, ముప్పాళ్ల జెసిఎస్ ఇన్చార్జి రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, ఎం జె ఆర్ లింగారెడ్డి, సిరిగిరి గోపాలరావు, సచివాలయ కన్వీనర్లు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

హత్య వెనుక ఎవరున్నా సహించేది లేదు: పీఆర్కే

విశాలాంధ్ర-గురజాల: మృతుడి కృష్ణారెడ్డి పార్థివదేహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నివాళులు అర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే తెదేపా నేతలు గ్రామాల్లో ఫ్యాక్షన్ రాజకీయాలకు తెర లేపుతున్నారని మండిపడ్డారు. పార్టీలో యాక్టివ్‌గా ఉండి కష్టపడి పని చేసే వ్యక్తి కృష్ణారెడ్డి అని అటువంటి వ్యక్తిని కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని ఆయన సంతాపం తెలియజేశారు. కృష్ణారెడ్డి హత్య వెనుక ఎవరి హస్తం ఉన్న వదిలిపెట్టే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పిఆర్కె తెలిపారు. ఎటువంటి రాజకీయ వైశమ్యాలు లేని గ్రామంలో టిడిపి నేతలు హత్య రాజకీయాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలను కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేయాలని ఎంతో కిరాతకంగా దాదాపు 22 చోట్ల కత్తులతో పొడిచి కృష్ణారెడ్డిని టిడిపి నేతలు హత్య చేశారని పిఆర్కె తెలిపారు. విషయం ఎస్పీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, డిజిపికి కూడా తెలియజేస్తామని హత్య వెనుక ఎంత పెద్ద వ్యక్తులున్నా ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. రానున్న ఐదు నెలలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని గ్రామాల్లో ఇటువంటి అలజడులు సృష్టించేందుకు పై స్థాయి నుంచి కుట్రలు పన్నుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. తెదేపా నేతలు మరొక్కసారి ఇలాంటి ఘటనలకు పాల్పడితే తిరిగి ప్రతిచర్య కచ్చితంగా ఉంటుందని కృష్ణారెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే పిఆర్కే వెంట వైసిపి నేతలు యెనుముల మురళీధర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలు వీరారెడ్డి, వైస్ ఛైర్మన్ షేక్ బడేజాని, మండల అధ్యక్షుడు గాంధీ, నాగుల్ మెస్త్రి, వలి, అమరారెడ్డి, కుక్కమూడి అన్నారవు తదితరులు పాల్గొన్నారు.

మాణిక్యాలరావుకు మంత్రి నివాళి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: మంగళవారం కంకణాలపల్లి గ్రామానికి చెందిన మద్దూరి మాణిక్యాలరావు గుండె పోటుతో మృతి చెందారు. నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న మంత్రి రాంబాబు కంకణాలపల్లి లోని వాళ్ళ స్వగృహానికి వెళ్లి మాణిక్యాలరావు భౌతిక కాయనికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేశారు.

చంద్రబాబు త్వరలో ప్రజల వద్దకు వస్తారు...

విశాలాంధ్ర-సత్తెనపల్లి: దసరా అంటే చెడుపై మంచి విజయం సాధించిందనీ ఆలానే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పట్టిన గ్రహణా లన్ని తొలగి త్వరలో ప్రజల మధ్యకు వస్తారని సత్తెనపల్లి నియోజకవర్గ ఇంచార్జి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సైకోపోవాలి సైకిల్ రావాలి అంటూ సోమవారం రాత్రి కన్నా తన కర్యలయంలో జగనాసురదహనం పేరిట వ్రాసిన కరపత్రాలను దహనం చేశారు. సత్తెనపల్లి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కరపత్రాలను దహనం చేశారు.

రాజ్యాంగేతర శక్తిగా పోలీస్ యంత్రాంగం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: పోలీస్ యంత్రంగాం రాజ్యాంగేతర శక్తిగా పనిచేస్తోందని టీడీఎ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకటకోటయ్య ఆరోపించారు. సత్తెనపల్లి నియోజకవర్గ ఇంచార్జి కన్నాలక్ష్మీనారాయణ సూచనల మేరకు మంగళవారం ఎన్టీఆర్ భవన్‌లో పత్రికా విలేకరులతో మాట్లడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రతిపక్షాలపట్ల పోలీస్ తీరు అక్షేపణీయమన్నారు. పార్టీ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై దురుసుగా ప్రవర్తించటం సహేటకం కాదన్నారు. సమావేశంలో న్యాయవాదులు బత్తుల ఆదినారాయణ, దివ్వెల శ్రీనివాసరావు, గుంటూరు వసంతరావు, బొక్క సంగీతరావు, అనుమోలు జయరాం, ఉల్లం శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

జగనాసుర పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం

విశాలాంధ్ర-పెదకూరపాడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 10 తలల జగనాసురుడిగా మారి అవినీతి అక్రమాలు తన నేర చరిత్రతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ ధ్వజమెత్తారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పెదకూరపాడులోని తన స్వగృహంలో జగనాసురవధ నిర్వహించారు. సైకో పాలన అంతం కావాలంటూ నినాదాలు చేశారు. సైకో పోవాలంటూ కర పత్రాలు తగులపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు భాష ఆంజనేయులు, బెల్లంకొండ రాం గోపాలరావు, గల్లా బాబూరావు, వడ్లమూడి అప్పారావు, వెల్లలచెరువు సురేష్, నాదెండ్ల కల్పన, గంగి నేలావతి, మిలిటరీ మౌలాలి, షేక్ ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఏపీ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన స్థానిక చుట్టుగుం టలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం యువజన కార్యవర్గ సమావేశం జరుగుతుందని ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ తెలిపారు.

మరోసారి అధికారంలోకి వస్తాం : సాంబిరెడ్డి

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలో 75 తాళ్లూరు విశ్వేశ్వర స్వామి ఆలయంలో క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నుదురుపాటి హనుమంతరావు కుర్ర చెంచయ్య, గుత్తికొండ శ్రీనివాసరెడ్డి కలసి సాంబిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ విజయదశమి అంటేనే విజయమని 2024లో వైసిపి విజయం సాధించాలని స్వామివారిని కోరారు. మండల కేంద్రమైన పెద్దకూరపాడు కంభపాడు, పరస ముస్సాపురం, లగడపాడు వివిధ గ్రామాలలో విజయం దశిమి పురస్కరించుకొని దేవి శరన్న నవరాత్రులు తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించి పురవీధుల్లో డప్పు వాద్యాలు మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా అమరావతి కృష్ణా నదికి నిమజ్జనానికి తరలి వెళ్లారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

వైభవంగా సాయిబాబా వార్షికోత్సవం

విశాలాంధ్ర-పెదకూరపాడు: షిరిడి సాయిబాబా 105వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో అవధూత అయోధ్య స్వామి ఆశ్రమంలో మంగళవారం సిద్ధి షిరిడి సాయిబాబా 105వ మహా సమాధి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు స్వతంత్ర భారతి పాల్గొని భక్తిశ్రద్ధలతో షిరిడి సాయిబాబా చరిత్ర సత్సంగం ఏర్పాటు చేశారు. అయోధ్య స్వామి షిరిడి సాయిబాబా చిత్రపటాలకు ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు నిర్వహించి సాయిబాబా చరిత్రను విచ్చేసిన భక్తులకు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిన్ననాటి నుండి ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆమె అన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు దేవి శరన్న నవరాత్రుల భాగంగా వారం రోజులు పాటు కుంకుమ పూజలతో కూడిన పసుపు కుంకములు, నిమ్మకాయలు పంపిణీ చేసి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం కమిటీ నిర్వాహకులు తాటి కోటేశ్వరమ్మ , రామకృష్ణ, సాయి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పుష్పశయ్య అలకారంలో భ్రమరాంబికా దేవి

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో విజయదశమిని పురస్కరించుకొని మంగళవారం పుష్పశయ్య అలంకారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అలంకార పూజలతో పాటు కుంకుమార్చన, శమీ పూజలు నిర్వహించారు. అర్చకస్వామి మహేష్ కుమార్ శర్మ, పురోహితులు టీ శ్యామ సుందర శాస్త్రి పూజలు నిర్వహించారు. శ్రీ పుష్ప శయ్యాదేవి రాక్షస సంహారం చేయుటకై అవతరించి అసురులను చీల్చి చెండాడి వధించిన శక్తి స్వరూపిణి అమ్మవారు పుష్పపాన్పుపై శయనించిన జగజ్జనని. ఈ అలంకారం ఉత్సవమును తిలకించిన వారికి శయన సుఖమును ప్రసాదించుటయే గాక మానసిక ప్రశాంతతను చేకూర్చి భోగభాగ్యములను అందించనని శాస్త్రాలు చెబుతున్నాయి. నగర పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దీంతో దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ శ్రీమతి నేరేళ్ల లక్ష్మీ రాధిక, మురళీమోహన్ కృష్ణ దంపతులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు కొల్లి ముసలారెడ్డి, రేఖా వకుళాదేవి, కొల్లి వెంకట బాబురావు, అద్దంకి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. దేవస్థానం ఈవో అన్నపురెడ్డి రామకోటి రెడ్డి పర్యవేక్షించారు.

జగనాసుర దహనం

విశాలాంధ్ర-వినుకొండ: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై కక్ష సాధింపే లక్ష్యంగా చేసిన అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం రాత్రి వినుకొండ టీడీపీ కార్యాలయం వద్ద దేశం చేస్తోంది రావణ దహనం మనం చేద్దాం జగనాసుర దహనం కార్యక్రమం నిర్వహించారు. పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జి.వి. ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని అక్రమ కేసులు బనాయించడం తప్ప జగన్ పాలనలో ఒక్క అభివృద్ధి పని చేశారా అని ప్రశ్నించారు. జగన్ నియంతృత్వ పాలనకు ప్రజలంతా ఏకమై చరమగీతం పాడబోతున్నారని అన్నారు.

మూర్తీభవించిన మానవత్వం.. నక్క అన్నమ్మ, నరసింహారావు దంపతుల సొంతం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్ : నిజమైన మార్క్సిస్టు కమ్యూనిస్టు భావాలకు ప్రభావితమై దశాబ్దాల పాటు మానవీయ సంబంధాలకు ప్రతీకగా నిలిచిన నక్క అన్నవమ్మ, నరసింహారావు ఆదర్శ దంపతుల జీవితం వర్తమాన, భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయమని సెంట్రల్ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ జి. హరగోపాల్ కొనియాడారు. శ్రీ శ్రీకరం చలమయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత ఉద్యోగిగా నిలువెత్తు నిజాయితీతో పని చేయడంతో పాటు సామాజిక, రాజకీయ రంగాలలో విశిష్ట సేవలు అందించిన కీర్తిశేషులు అన్నమ్మ రెండవ స్మారక సభ స్థానిక బ్రాడీపేట మార్క్సిస్టు, కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం సమావేశ మందిరంలో కామ్రేడ్ శీలం లక్ష్మారెడ్డి వేదికపై బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జి.హనుమంతరావు మొదటి సమావేశానికి అధ్యక్షత వహించగా ఎన్‌వి నరసింహారావు రచించిన "నేను నా 75 సంవత్సరాల సామాజిక జీవితం" పుస్తకాన్ని పౌర హక్కుల సంఘం సంఘం ఏపీ, నాయకులు డాక్టర్ రాజారావు ఆవిష్కరించగా..పుస్తక పరిచయాన్ని విప్లవ రచయితల సంఘం నాయకులు సీఎస్ఆర్ ప్రసాద్ చేశారు. రెండవ సమావేశానికి విరసం నల్లూరి రుక్మిణి అధ్యక్షత వహించగా అన్నమ్మ స్మారకోపన్యాసం 'మహిళా సాధికారిత, రిజర్వేషన్లపై' సామాజిక విశ్లేషకురాలు కె.సజయ మాట్లాడారు. మూడవ సమావేశానికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్ శామ్యూల్ అధ్యక్షత వహించగా 'ఫాసిజం, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, అంశాలు' అంశంపై ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ రమేష్ పట్నాయక్ ఉపన్యసించారు. నాలుగవ సమావేశానికి నిర్బంధ వ్యతిరేక వేదిక, తెలంగాణ నాయకులు కె. రవిచందర్ అధ్యక్షత వహించగా 'భారతదేశ ప్రజాస్వామ్య భవిష్యత్తు' అంశంపై ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలతో పాటు భారతదేశం అనేక సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటుందని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి హేతుబద్ధమైన కార్యాచరణకు పూనుకోవాలని కోరారు. ప్రజా కళా మండలి, అభ్యుదయ గాయకులు పాడిన సామాజిక, చైతన్య గీతాలు ఉత్తేజితులను చేశాయి.

మండలంలో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లలో మంగళవారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన శాసనసభ్యులు శ్రీనివాస రెడ్డికి వైసిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలోబొడ్రాయి సెంటర్లో గల శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయం ఎదుటనిర్మిస్తున్న టీటిడి కళ్యాణ మండపమును, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన నూతన భవనమును ఆయన పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న టీటిడి కళ్యాణ మండపమును త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన భవనమును కూడా త్వరలో ప్రారంభోత్సవం చేస్తామని అన్నారు. అనంతరం గ్రామంలో వైసీపీ నాయకులు గంగిరెడ్డి సాంబశివారెడ్డి నూతనంగా నిర్మించిన పల్నాడు రెస్టారెంట్ ను శాసనసభ్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు పడాల చక్రారెడ్డి, గెల్లి చిన కోటిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కురుగంటి శ్రీనివాసరెడ్డి, వైసీపీ మండల నాయకులు పచ్చవ రవీంద్రబాబు, అన్నెం పున్నారెడ్డి, చపారపు సంజీవరెడ్డి, పడాల రమణారెడ్డి, పల్లెల మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిందితుల కోసం 3 బృందాల ఏర్పాటు

విశాలాంధ్ర-గురజాల: మండలంలోని జంగమహేశ్వరపురం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి టిడిపి నేతల చేతిలో దారుణ హత్యకు గురైన కూనిరెడ్డి కృష్ణారెడ్డి(30) కేసులో నిందితులను పట్టుకునేందుకు 3బృందాలను ఏర్పాటు చేసినట్లు పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి తెలిపారు. గ్రామంలోని ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ గతంలో 324 కేసులో నిందితులైన అదే గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి, అతని తమ్ముడు నాగిరెడ్డి, కొంతమంది బంధువులు రెండు వర్గాలుగా ఏర్పాటు పొట్లాడుకోవడం జరిగింది అని ఇరు వర్గాలపై కూడా కేసులు నమోదు చేయడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. ఆ సంఘటన తరువాత కేసులో ఏ1 గా ఉన్న శ్రీనివాస రెడ్డి హైదరాబాద్‌లో ఉంటూ దసరా పండగ సందర్భంగా 22వ తేదీ మధ్యమడుగులో ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు అని, 23వ తేదీ రాత్రి 10గంటల సమయంలో జంగమహేశ్వరపురం గ్రామంలో దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారి ఊరేగింపు జరుగుతున్న క్రమంలో ఒంటరిగా బైక్ పై వెళున్న కృష్ణారెడ్డిపై దాడి చేసి చంపడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. నిందితులు కృష్ణారెడ్డిని ఎందుకు చంపారో అని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసేందుకు 3బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ రవిశంకర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పీ పల్లపురాజు పాల్గొన్నారు.

పూర్ణాహుతితో ముగిసిన దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పట్టణంలోని గుంటూరు రోడ్‌లో గల శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో దసరా నవరాత్రులు ఉత్సవములు మంగళవారం రాజరాజేశ్వరీ దేవీ అలంకారంతో ముగిశాయి. నవ రాత్రుల్లో భాగంగా దుర్గాహోమం, పూర్ణాహుతి హోమం, గణపతి శాంతి హోమాలతో కార్యక్రమం ముగిసింది. మహాహారతి పోలేరమ్మ శాంతితో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలను ఆశ్రమ మఠాధిపతి లలితాంబ మాతాజీ ఆధ్వర్యంలో ఋత్విక్కులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

వైభవంగా విజయదశమి వేడుకలు

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని వేల్పూరు, ఘంటావారిపాలెం, పొట్లూరు, శావల్యాపురం, బొందిలిపాలెం, మతుకుమల్లి, కారుమంచి, తదితర గ్రామాలలో దసరా పండుగను మంగళవారం బక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ ఇళ్లలో పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఆయా ప్రాంతాల్లోని దేవాలయాలకు తరలి తరలి వెళ్లారు, దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఇక తొమ్మిదిరోజులపాటు ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరిగిన శరన్నవ రాత్రి ఉత్సవాలు సైతం మంగళవారంతో ముగిశాయి. మండలంలోని శావల్యాపురం దుర్గాదేవి, బొందిలిపాలెం అడివి పేరంటాలమ్మ తల్లి, వేల్పూరు రేణుక దేవి ఆలయంలో దసరా మహోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

భవన నిర్మాణానికి శంఖుస్థాపన

విశాలాంధ్ర-పొన్నూరు: మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో అమ్మ సేవా నిలయం వృద్ధాశ్రమానికి సోమవారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. మానవసేవే మాధవసేవ అనే సత్సంకల్పంతో ఆంటోనీ స్వామి నడుపుతున్న వృద్ధాశ్రమం ఎందరో దాతల సహాయ సహకారాలతో రేకుల షెడ్డు లో ఉన్న ఆశ్రమ భవనం పక్కా భవనంగా మారనుంది. భవన నిర్మాణమునకు దాతలు ముందుకు రావాలని ఆశ్రమం నిర్వాహకులు తెలిపారు. మిక్కిలి రవీంద్ర, బొద్దులూరి రంగారావు దంపతులు షేక్ సైఫుల్ల, షేక్ ఖదీర్, షేక్ జానీ భాష ,మంగనాథరావు, శాంతి రాజు శ్రీహరి బాజీ శ్రీనివాసరావు, సత్యనారాయణ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, పిడుగురాళ్ళ

O.S.No : 35/2022

బిట్వీన్ :
పానుగోతు నాగునాయక్ ...వాది
మరియు
తాళ్ళపోగు హనుమయ్య ... ప్రతివాది
టూ : తాళ్ళపోగు హనుమయ్య, తండ్రి : వెంకటేశ్వర్లు, R/o ఎస్.సి. కాలనీ, ఇనుమెట్ల (గ్రామం) రాజుపాలెం (మండలం), పల్నాడు జిల్లా

పై నెంబరు దావాను వాది ప్రామిసరి నోటు బాకీ రాబాట్టుకొను నిమిత్తం మీ పై పై కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు దావా యందు నోటీసులు శ్రీముఖలు పంపినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనియుండలేదు. కావున పైన తెలిపిన దావాలో మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనుటకు శ్రీ కోర్టు వారు ది. 31-10-2023వ తేదీన వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10:30ని॥లకు మీరు స్వయంగాగాని మీ వకీలు ద్వారా గాని కోర్టుకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనగలరు. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా తీర్మానించబడును.
కోర్టువారి అనుమతితో చిత్తగించవలెను
వాయిదా తేది : 31-10-2023

ఉడతా కోటేశ్వరరావు, అడ్వకేట్ అండ్ నోటరీ
పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా.

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

జగనాసుర దహనం కార్యక్రమం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు చీరాల లోని తెదేపా కార్యాలయంలో ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో దేశం చేస్తుంది రావణ దహనం, మనం చేద్దాం జగనాసుర దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా శ్రేణులు సైకో పోవాలి అని వ్రాసి ఉన్న ప్లే కార్డులను మంటల్లో వేసి ఆహుతి చేశారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలతో తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును స్కిల్ డెవలప్మెంట్, ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగ్ రోడ్డుల విషయంలో అవినీతి జరిగిందని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికలలో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నిజాయితీపరుడు అయిన తమ అధినేత కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు, షేక్ యాసిన్, కొతరపు జనార్ధన్ రావు, గంజి పురుషోత్తం, రామయ్య, నాగేశ్వరరావు, స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని కొత్తగా ఆవిష్కరిస్తున్న కొత్తతరం కవులు

విశాలాంధ్ర - చీరాల : సరికొత్త వ్యక్తులతో సమాజాన్ని మానవ జీవితాన్ని సరికొత్తగా ఆవిష్కరిస్తున్న కొత్త గొంతులు కవిత్వానికి ఊపిరి పోస్తున్నాయని ప్రముఖ కవి బీరం సుందరరావు అన్నారు. ఆదివారం అమెరికా సిలికానాంధ్ర యూనివర్సిటీలో అమెరికా సాహిత్య సదస్సులో కవిత్వంలో కొత్త గొంతులు అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బీరం సుందరరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలతో పాటు అమెరికా,కెనడా,ఆస్ట్రేలియా,ఇంగ్లాండ్ నుండి సాహితి వేత్తలు పాల్గొని ప్రసంగించారన్నారు. కొత్తతరం సాహితివేత్తలు తమ కవిత్వాలలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలోరెండూ రాష్ట్రాల కవులు సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

నీటి సంఘం మాజీ అధ్యక్షుడు ఖాదర్ వలి మృతి

విశాలాంధ్ర - వేమూరు : తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ హనీఫ్ బాబాయ్ అయిన షేక్ ఖాదరవలి (68) అనారోగ్య కారణాలతో సోమవారం రాత్రి మృతి చెందారు. తెదేపాలో సీనియర్ నాయకుడైన ఖాదర వలి సాగునీటి సంఘం అధ్యక్షుడిగా పార్టీలో క్రియాశీలకంగా ఉండేవారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు మంగళవారం ఖాదరవలి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతోపాటు పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు ఉన్నారు.

వీఆర్వో కుటుంబాన్ని ఆదుకుంటాం

విశాలాంధ్ర - వేమూరు : గుండెపోటుతో మృతి చెందిన చావలి వీఆర్వో కత్తి రాఘవరావు కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని వేమూరు తాసిల్దార్ నాగరాజారావు తెలిపారు. ఆదివారం సాయంత్రంగుండెపోటుతో మృతి చెందిన కత్తి రాఘవరావు మృతదేహాన్ని తాసిల్దార్, వీఆర్వోలు,తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది సందర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి రాఘవరావు మృతదేహానికి నివాళులు అర్పించారు. రాఘవ కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. తాసిల్దార్‌తో పాటు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ వెంకటేశ్వరరావు,వీఆర్వోలు జితేంద్ర, భరద్వాజ,సామ్రాజ్యం,ప్రభుదాస్, గోపి, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

టీడీపీ జగనాసుర దహనం

విశాలాంధ్ర - యద్దనపూడి : తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు యద్దనపూడి మండలంలోని యద్దనపూడి , గన్నవరం,అనంతవరం,పూనూరు, పోలూరు, ఇంజనంపాడు, తదితర గ్రామాలలో జగనాసుర దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలతో తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును స్కిల్ డెవలప్మెంట్, ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగ్ రోడ్డుల విషయంలో అవినీతి జరిగిందని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికలలో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నిజాయితీ పరుడు అయిన తమ అధినేత కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, రాయపాటి సీతయ్య, గుదే తారక రామారావు,కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్, ఈరపనేని వాసు, సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, రాయుడు, ఈదల అనిల్ ,స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాయుడు కుటుంబ సభ్యులకు పరామర్శ

విశాలాంధ్ర - యద్దనపూడి : టీడీపీ సీనియర్ నాయకులు కొండల రాయుడు అత్తయ్య బండారుపల్లి సుబ్బాయమ్మ మృతి చెందడంతో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరరావు, సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ,పి.మస్తాన్ వలి, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

నేడు టీటీడీ కళ్యాణమండపానికి భూమిపూజ

విశాలాంధ్ర-పర్చూరు: నూతలపాడులో బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానం వారి కళ్యాణమండపం నిర్మాణానికి భూమిపూజ జరుగుతుందని కమిటీ ప్రతినిధి భవనం రాజగోపాలరెడ్డి మంగళవారం తెలిపారు. ప్రజలు అధికంగా పాల్గొనాలని కోరారు.

ఎమ్మెల్యే ఏలూరికి బ్రహ్మరథం

ఘన స్వాగతం పలికిన రాజుగారిపాలెం

విశాలాంధ్ర - బాపట్ల : రాజుగారిపాలెంలో ప్రజలు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు బ్రహ్మరథం పట్టారు. విజయదశమి పర్వదిన సందర్భంగా అధికార పార్టీ అరాచక విధ్వంస నియంత పాలనపై, ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రభుత్వ కుట్రలను వివరించేందుకు ఎమ్మెల్యే ఏలూరి తలపెట్టిన మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమంలో భాగంగా పర్చూరు ప్రగతి ప్రతిజ్ఞ ప్రజారక్షణ యాత్రకు ప్రజలు జననీరాజనం పలికారు. ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో విజయదశమి ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు అనంతరం శ్రీ చండీ పరమేశ్వరి అమ్మవారి ఆశ్రమ నిర్మాణ నిర్వాహకులు శర్మ ఆశీర్వచనం చేశారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి భారీ కాన్వాయ్‌గా రాజుగారిపాలెంకు చేరుకున్నారు. రాజుగారి గ్రామ సరిహద్దుల్లో నాయకులు కార్యకర్తలు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. అక్కడ పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వృధాగా పోతున్న నీటిని ఒడిసిపట్టి వాగుపై తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చిన్నమ్మ వాగుపై నిర్మించిన చెక్ డాంలను పరిశీలించారు. అక్కడ నుంచి పాదయాత్రగా బయలుదేరి ప్రజలకు అభివాదం చేస్తూ ఎమ్మెల్యే ఏలూరి మహిళలు వృద్దులు పెద్దలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. గ్రామంలోని ప్రధాన రహదారులని తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. అనంతరం అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద బహిరంగ సభలో మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు,ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ రాజుగారిపాలెం గ్రామం కోనసీమను తలపిస్తుందన్నారు. అన్నదాతలు రెండు పంటలు పండిస్తూ ఆనందంగా ఉండటం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2014-19 కాలంలో కారు వాగులపై పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా 100 చెక్ డ్యామ్‌ల నిర్మాణం చేశామన్నారు. వృధాగా పోతున్న మురుగునీరు వరద నీరును ఒడిసి పట్టేందుకు సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చు చేసి ఈ వాగుపై 5 చెక్ డాంల నిర్మాణం చేపట్టామన్నారు. రైతును సమన్వయం చేసి పటిష్టమైన ప్రణాళికతో నాణ్యమైన నిర్మాణం చేపట్టామన్నారు. ఒక్కో చెక్ డాం పరిధిలో 500 ఎకరాలు సాగు అవుతుందన్నారు. నాగార్జునసాగర్ రాయకాటు పరిధిలో ఉన్నప్పటికీ చివరి భూములు కావడంతో నీరు రాకున్నా పంటలు సాగు చేసుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఒక దార్శనికుడుకి ఒక విజనరీ లీడర్‌కి ఏం చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందని అది చంద్రబాబు నాయుడు విజన్ అన్నారు. పద్ధతి ప్రకారం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లామన్నారు. నీరు చెట్టు వాటర్ షెడ్డు పడటం ద్వారా వీటిని నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. పటిష్టమైన నిర్మాణం చేయడం వల్ల ఇప్పటివరకు వాడుతున్నా మరో 10 ఏళ్ల వరకు వీటికి డోకాలేదన్నారు. ఈ చెక్ డాముల ద్వారా గ్రౌండ్ వాటర్ పెరిగిందన్నారు. చెక్ డాములు రైతాంగానికి ఎంతో ఉపయోగపడ్డాయని వాటిని పూర్తిస్థాయిలో అన్నదాతల వినియోగించుకోవడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ముందుచూపు అనుభవం ఈ రాష్ట్రానికి అవసరం అన్నారు. విధ్వంసం అరాచకం దౌర్జన్యంతో మనుగడ సాగించడం కష్టమన్నారు. రాష్ట్రంలో కుట్రలకు కాలం చెల్లిందని భవిష్యత్తు అంతా మంచి జరుగుతుందన్నారు. విజయదశమి రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు చేకూర్చాలని ఆకాంక్షించారు. ఆప్యాయత అనురాగాలు రాజుగారిపాలెం సొంతం అన్నారు. తనను ఎంతగానో ఆదరిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రావడంతో రాజుగారిపాలెం కోలాహలంగా మారింది. ప్రజలు ఎమ్మెల్యే ఏలూరికి అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. మంగళ హారతులు ఇస్తూ వీర తిలకం దిద్ది ఏలూరితో కలిసి అడుగులు ముందుకు వేశారు. విజయదశమి పర్వదినంరోజున ఎమ్మెల్యే ఏలూరి పాదయాత్రతో రాజుగారిపాలెం పులకించిపోయింది.

విజయదశమి అందరికీ విజయాలు ఇవ్వాలి: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : విజయదశమి పండుగ మనందరీ జీవితాల్లో విజయాలు ఇవ్వాలని కోరుకుంటున్నట్లు ఎస్పీ ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా ఏఆర్ పోలీస్ కార్యాలయంలో దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో పోలీసు ఆయుధాలకు,వాహనాలకు బాపట్ల డిఎస్పీ టి.వెంకటేశులు సతీసమేతంగా పూజలు నిర్వహించారు. దుష్టశిక్షణ,శిష్ట రక్షణ, చెడుపై విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ రోజున చేయు ఆయుధపూజను సాంప్రదాయక దుస్తులు ధరించి వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో బాపట్ల ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ పూజలో పోలీసులు ఉపయోగించే ఆయుధాలకు, బిడి టీమ్ పరికరాలతో పాటు మోటారు ట్రాన్సుపోర్ట్ విభాగంలో వినియోగించే వివిధ రకాల పోలీసు వాహనాలకు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకూడదంటూ ప్రార్థిస్తూ పూజలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలలో గొప్ప సందేశం ఉంటుందన్నారు. మన జీవనానికి అవసరమైన వ్యవసాయ పనిముట్లు, వస్తువులు, ఆయుధాలను దైవంగా భావిస్తూ పూజించడం కృతజ్ఞతాభావాన్ని సూచిస్తుందన్నారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని, విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం జిల్లా ప్రజలందరికీ సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఆయుధ పూజ అనేది భద్రతా దళాలకు అత్యంత ముఖ్యమైన పండగని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు అధికారులు, సిబ్బంది సఫలీకృతమవ్వాలని, జిల్లా పోలీసు శాఖ అన్ని విషయాలలో విజయవంతంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డి.ఎస్.పి ఏమ్.డి.హెచ్ ప్రేమ్ కుమార్, అడ్మిన్ అర్ఐ ఎల్. మన్మధరావు, హెూంగార్డ్ ఆర్.ఐ ఎల్.గోపీనాథ్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనాసుర సైకో ప్రతులు దహనం

విశాలాంధ్ర - రేపల్లె : అధికారపార్టీ పగ్గాలు చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో అమావాస్య చీకట్లు అలముకున్నాయని శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. విజయదశమి సందర్భంగా చెడుపై విజయం సాధించాలని కోరుతూ జగనాసుర సైకో ప్రతులను మంటల్లో వేసి దహనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే అనగాని మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షస పాలనను భూస్థాపితం చేసేందుకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు. అభివృద్ధి, భావితరాల భవిషత్ కోసం పాటుపడిన చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టటం దుర్మార్గమన్నారు. అసురుడి పాలనలో తెలుగుజాతి మొత్తం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ పాలనా విధానాలను ప్రశ్నిస్తే, హక్కులకు భంగం కలిగించటం, అక్రమ కేసులు, అణచివేతలు, నిర్బంధాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చెయ్యటం పరిపాటిగా మారిందని విమర్శించారు. ఓటమి భయంతోనే జగన్మోహన్ రెడ్డి తనకు అంటిన మరకను ఇతరులకు అంటించాలనే మోసపూరిత రాజకీయ కుట్రతో చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. అధికార పార్టీ చేస్తున్న శాండ్,మైన్, వైన్ స్కాంలను ప్రతిపక్షాలు ఎక్కడ బయట పెడతారోనని భయపడి అణచివేతలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబును అరెస్టు చేసిన స్కిల్ కేసులో తొలుత రూ.300కోట్లు అని ప్రచారం చేసి ప్రస్తుతం రూ.27 కోట్లు అని చెప్పటం సిగ్గుచేటన్నారు. జగన్మోహన్ రెడ్డి తన తండ్రి పాలనను అడ్డుపెట్టుకుని రూ.45 వేల కోట్ల రూపాయలు దోచుకున్నడని, వాటిలో రూ 5 వేల కోట్లు సీజ్ చేశారని గుర్తుచేశారు. అసురుడి పాలన నుండి రాష్ట్రానికి విముక్తి కలిగించి, సుపరి పాలన అందించేందుకు చంద్రబాబు త్వరలో బయటకు రావాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, పంతాని మురళీధరరావు, పట్టణ అధ్యక్షుడు జీపీ రామారావు, జీవి నాగేశ్వరరావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, వై.లక్ష్మీ, డి.జయప్రద, టీడీపీ లీగల్ సెల్ నాయకులు వై. ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

విధ్వంసక పాలన సాగిస్తున్న జగన్ పీడ పోవాలి

విశాలాంధ్ర-అద్దంకి ; అరాచక,విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి తెలుగుదేశంపార్టీ నాయకులు నినదించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు సోమవారం రాత్రి విజయదశమి సందర్భంగా మండలంలోని మణికేశ్వరం గ్రామ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు వీధుల్లోకి వచ్చి సైకా పోవాలి అని రాసి ఉన్న పత్రాలను మంటల్లో దహనం చేశారు. ఒక్కో మహిళ మహిషాసుర మర్దినిలా చెలరేగి జగన్‌రెడ్డి అరాచకాలను అంతం చేసేందుకు పంతం పట్టాలని తెదేపా శ్రేణులు పిలుపునిచ్చారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-అద్దంకి; ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ కార్మికసోదరులకు పిలుపునిచ్చారు. ఈనెల 31న తలపెట్టిన ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేసేందుకు కార్మికులను సన్నధం చేసేందుకు స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం అద్దంకి నియోజకవర్గ ఏఐటీయూసీ కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రానికి ముందు నుండి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు అనేక ఉద్యమాలు జరిపి హక్కులను సాధించడంలో ఏఐటీయూసీ ప్రధాన పాత్ర పోషించిందన్నారు. కార్మికులకు మెరుగైన జీవితాల కోసం,రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తితో ,అవిశ్రాంత పోరాటాల ద్వారా హక్కులు సాధించిన అమరుల ఆశయాల సాధన కోసం ఈనెల 31న తలపెట్టిన ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అద్దంకి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని,వాడవాడలా ఏఐటీయూసీ ఆవిర్భావ జెండాలను ఎగురవేసి జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ అద్దంకి నియోజకవర్గ క్యార్యదర్శి కెఎల్‌డి.ప్రసాద్,జిల్లా కార్యదర్శి షేక్ ముస్తఫా, బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు,రేగుల రవి,రిక్షా వర్కర్స్ యూనియన్ నాయకులు అరిగెల గురవయ్య,చిలకా ఏసు,తోపుడుబండ్ల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని ద్విచక్ర వాహనదారుడి మృతి

విశాలాంధ్ర-కొల్లూరు : ట్రాక్టర్ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన కొల్లూరు సమీపంలో సోమ వారం చోటు చేసుకుంది. పోలీసులు తెలి పిన వివరాల మేరకు.. వేమూరు శివారు బేతేళ పురంకు చెందిన అల్లి నాగేశ్వర రావు (52) కొల్లూరు మండలపరిధిలోని ఈపూరులో ఉన్న తన అల్లుడు, కుమార్తెల ఇంటికి వెళ్లాడు. సోమవారం మధ్యహ్నం సమయంలో తన మనవడు, మనవరాలుని తీసుకుని తిరిగి బేతేళపురం వెళుతుండగా ఈపూరు కాల్వ కట్ట మార్గంలో కొల్లూరు శివారు ప్రాంతంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి ద్విచక్రవాహనంపై ఉన్న అతని మనవడు, మనవరాలు పక్కకి పడిపోవడంతో స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కొల్లూరు ఏఎస్ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ఓట్ల అవకతవకలపై కదిలిన ఎన్నికల సంఘం

- కోర్టును ఆశ్రయించిన ఎమ్మెల్యే ఏలూరి
- కోర్టు ఆగ్రహంతో కదిలిన ఎన్నికల సంఘం
- ఒక సీఐ ముగ్గురు ఎస్సైలు సస్పెండ్

విశాలాంధ్ర - బాపట్ల : ఓటరు సవరణలో అవకతవకలపై ఎన్నికల సంఘం ఎట్టకేలకు కదిలింది. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ బల్క్‌లో వేల దరఖాస్తులు చేసి అర్హులైన ఓటర్లు తొలగించేందుకు జరిగిన కుట్రలకు అడ్డుకట్ట వేసింది. రాజకీయ పలుకుబడితో అధికార దర్పాన్ని వినియోగించి ప్రతిపక్ష ఓట్లను తొలగించేందుకు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. అధికార బలంతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఒత్తిడికి గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఓట్ల తొలగించేందుకు కుట్రలకు తెరలేపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 14 వేల ఓట్లను తొలగించేందుకు గుంపుగుతగా 189 మంది వ్యక్తులతో ఆన్లైన్లో దరఖాస్తులు చేశారు. ఈ వ్యవహారంపై తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశారు. అలాగే అధికార పార్టీకి చెందిన ఓ నేత తన అధికార మదాన్ని వినియోగించి పోలీస్ అధికారులతో బిఎల్ఓలపై ఒత్తిడి చేసి ఓట్లు తొలగించేందుకు ప్రణాళికలు చేశారు. ఇది పసిగట్టిన ఎమ్మెల్యే ఏలూరి వారి కుట్లను తిప్పికొట్టేందుకు వ్యూహం పన్నారు. అర్హులైన ఒక్క ఓటును తొలగించేందుకు విలులేదంటూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించి నిబంధనలకు విరుద్ధంగా ఓట్ల తొలగించేందుకు వినియోగించిన సిమ్ కార్డు రాకెట్ ఉదంతాన్ని, ఎన్నికల విధుల్లో లేని పోలీసులు ఓట్లు తొలగించేందుకు చేసిన కుట్రలను సాక్షాదారాలతో సహా ఎన్నికల సంఘానికి అందజేశారు. ప్రతిక్షణం కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేస్తూ పలుమార్లు కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశారు. అధినేత చంద్రబాబు రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడులతో సంప్రదింపులు జరుపుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయకులను అప్రమత్తం చేశారు. ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాలతో ఎన్నికల అధికారులు జిల్లా అధికార యంత్రం కదిలి ఫారం 7 దరఖాస్తుల పై విచారణ చేపట్టి నామమాత్రంగా 17 మందిపై కేసులు నమోదు చేశారు. ఎన్నికల సంఘం, అధికార యంత్రాంగం తీరును ఎండగడుతూ పలుమార్లు పత్రికా సమావేశాలు నిర్వహించి అధికార పార్టీ కుట్రలను బహిర్గతం చేశారు. దీంతో ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఓట్ల అవకతవకలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి అధికార పార్టీకి కొమ్ము కాసిన అధికారులపై విచారణ చేయాలని చర్యలకు పూనుకోవాలని ఆదేశించింది. ఎట్టకేలకు ఐజి పాలరాజు అధికార పార్టీకి కొమ్ముకాసి బిఎల్ఓలపై ఒత్తిడి చేసిన ఒక సీఐ ముగ్గురు ఎస్ఐలపై నామమాత్ర చర్యలు పూనుకుంది. నలుగురు పోలీసు అధికారులను విఆర్‌కు పంపింది. అధికారుల్లో వణుకు అధికార పార్టీకి కొమ్ము కాసిన పలువురు అధికారుల్లో ఎన్నికల సంఘం కదలికతో వణుకు మొదలైంది. పట్టు వదలని విక్రమార్కుడిలా ఎమ్మెల్యే ఏలూరి అధికార పార్టీ కుట్రలను ఛేదిస్తూ అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న అధికారుల చిట్టాను ఎన్నికల సంఘానికి అందజేశారు. అధికార పార్టీకి కొమ్ముకాసిన అధికారులపై చర్యలకు చేపట్టడంతో మిగతా అధికారంలో భయాందోళన నెలకొంది. అక్రమంగా అన్యాయంగా నిబంధనలు తొందరగా తొక్కి అర్హులైన ఓట్లను తొలగించే ఏ ఒక్క అధికారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే ఏలూరి బహిరంగ ప్రకటన చేయడంతో అధికారుల్లో అలజడి మొదలైంది. ఓట్ల సవరణలో అవకతవకలకు పాల్పడిన అధికారులను నిబంధన ప్రకారం సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎన్నికల విధుల్లో పాల్గొనకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. మంగళవారం ఎట్టకేలకు మార్టూరు సీఐ ఫిరోజ్, ఎస్సై కమలాకర్, పర్చూరు ఎస్సై చెంచుప్రసాద్, గతంలో యద్దనపూడి ఎస్సైగా చేసి వీఆరోలో ఉన్న అనూక్‌లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మృతుల కుటుంబాలకు పరామర్శలు

విశాలాంధ్ర - రేపల్లె : ఇటీవల పట్టణంలో మరణించిన ప్రముఖుల కుటుంబ సభ్యులను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ రావు పరామర్శించారు. బాధిత కుటుంభ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పట్టణ పురపాలక సంఘం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి కృష్ణకుమారి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రెడ్డి రోశమ్మ, రేపల్లె మండలం పెనుమూడి గ్రామ ఎంపీటీసీ సభ్యులు గొట్టిముక్కల ఆనంద్ మోహన్ బావమరిది ఆళ్ల నాగమల్లేశ్వరరావు ఇటీవల కాలంలో మృతి చెందారు. వారి కుటుంబాలను మంగళవారం ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు పరామర్శించారు. ఆయనతో పాటు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, పెనుమూడి గ్రామ సర్పంచ్ దారం విజయ్,రాజు కాల్వ సర్పంచ్ తలశిల శ్రీనివాసరావు పెటేరు, మోర్లవారిపాలెం, మొర్తోట,పిరాటలంక, సోడాయపాలెం పంచాయితీ కన్వీనర్లు కనపర్తి రవికిరణ్, యార్లగడ్డ సోమశేఖర్, రాణి ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పురందేశ్వరిని కలిసిన కృష్ణ చైతన్య

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ సహకారంతో బిజెపి యువమోర్చా రాష్ట్ర ట్రెజరర్‌గా నియమితులైన సందర్భంగా కృష్ణ చైతన్య సోమవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరిని బిజెపి పార్టీ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి చైతన్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకంతో బిజెపి యువ మోర్చా రాష్ట్ర ట్రెజరర్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తానన్నారు. బిజెపి హయాంలో అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాలుగా అలుపెరుగని దేశ సేవ చేస్తున్నారని భేటీ పడావో, భేటీ బచావో, సుకన్య సమృద్ధి యోజన, కిసాన సన్మాన నిధి, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన మిషన, ఆయుష్మాన్ భారత, తదితర 360 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ భారతీయ జనతా పార్టీ ప్రజలందరి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ బిజెపి పార్టీ అని అటువంటి పార్టీలో నాకు సేవ చేసే అవకాశం రావడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు.

దుర్గమ్మకు అనగాని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - రేపల్లె : కనక దుర్గమ్మ కరుణా కటాక్షాలు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తెలిపారు. విజయదశమి మహెూత్సవ సందర్భంగా నగరం మండలం తాడివాకవారిపాలెం, పెద్దపల్లి గొల్లపాలెం గ్రామాలలోని దుర్గమ్మ అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలనను అంతం చెయ్యాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి కరుణా కటాక్షాలతో రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు సురక్షిత పాలనను అందింస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

స్వామి భక్త సమాజంకు అర్ధశతాబ్ది వేడుకలు

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని వీరన్నపాలెంలో శ్రీవేణుగోపాలస్వామి భక్త సమాజం ఏర్పడి 50 సంవత్సరాలు అయినది. భక్త సమాజం టీటీడీ, షరిడీ, ఉడిపి దేవస్థానాలలో కార్యక్రమాలు నిర్వహించటమే కాకుండ జిల్లా, రాష్ట్రస్థాయిలలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. భక్త సమాజంలో ప్రముఖ గాయకుడు పాలేరు ఎడ్వర్డ్ యాదవ్‌ను మంగళవారం వేణుగోపాలస్వామి చైర్మన్ గోరంట్ల సాంబశివరావు, విశ్రాంత ఉపాధ్యాయులు పత్తిపాటి సత్యనారాయణ, గ్రామస్తులు ఘనంగా దుశ్శాలువాతో సత్కరించారు.

IN THE COURT OF THE VII th Addl. DISTRICT JUDGE COURT, ONGOLE.

E.P.No. 625/2021
Arbitration Case No. 122/2019 M/s. Shriram City Union Finance Chirala Rep. by its GPA Holder P. Sreenu Basha, S/o. Khasim Khan, aged about 47 years, R/o.Ongole
DHR/Claimant
VS
Chappidi Ramakrishna & others...
JDRS/Respondents

వేలం ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టు నందు తేది. 09-11-2023న ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టు నందు వేలం వేయబడును. కావున స్థిరాస్థిని వేలంలో పాల్గొని పాడదలచినవారు పైకోర్టు నందు ది. 09-11-2023న హాజరై వేలం పాడుకొనవచ్చును.

స్థిరాస్థి షెడ్యూలు

PRAKASAM DISTRICT, CHIRALA SUB, DISTRICT, VETAPALAM MANDALAM, CHALLAREDDYPALEM PANCHAYAT, NAIYUNIPALLE VILLAGE, SY.NO. 341/2A, AC. 1.09 CENTS OF DRY LAND AND BOUNDED BY EAST : LAND OF B. MOHANA RAO; WEST : LAND OF P. SESHAIAH; NORTH : (LAND OF RAJU; SOUTH : DONKA. WITH IN THE ABOVE BOUNDARIES AN EXTENT OF AC. 1.09 CENTS OF LAND.
DHR Value Rs. 7,00,000/-
Aminal Value Rs. 25,00,000/-
వాయిదా తేది : 09-11-2023
Further hearing : 16-11-2023

పసుమర్తి శ్రీధర్, అడ్వకేట్, ఒంగోలు